# ప్రాజెక్ట్ పని

**తరగతి:** 7 వ తరగతి

**విషయము:** సామాన్య శాస్త్రము

**పాఠం పేరు:** నీరు ఉన్నదే కొంచం-వృధా చేయకండి

**ప్రాజెక్ట్ పేరు:** వర్షపు నీటి సంరక్షణ

**వ్యూహం:** సమూహం

**గ్రూపు లీడరు:**

**గ్రూపు సభ్యులు:** పని విభజన

| క్రస | గ్రూపు సభ్యులు | పని |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

**గైడ్ టీచరు:** కె. మంజుల, SA(BIO)

**కేటాయించిన సమయం:** 5-6 రోజులు.



**ఉద్దేశ్యం:** వర్షపు నీటి సంరక్షణ చర్యల ప్రాముఖ్యతను అవగాహన చేసుకొని దాని అమలుకై ప్రణాళిక తయారు చేసుకోవడం.

**లక్ష్యాలు:**

- నిత్య జీవితంలో నీటి ఉపయోగాలను పట్టికను తయారు చేయడం.
- నీటికొరత పట్ల ఒక చిన్న సర్వే నిర్వహించడం
- నీటి కొరతను తీర్చే విధానాల గురించి మా ఉపాధ్యాయురాలి నుండి సమాచారాన్ని సేకరించడం.
- వర్షపు నీటి సంరక్షణ చర్యల గురించి సమాచారాన్ని ఇంటర్నెట్ నుండి సేకరించడం.
- సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి నీటి పొదుపు పై ఒక అవగాహన కల్పించడం.

**ఎంచుకున్న సాధనాలు:** సర్వే మరియు ప్రశ్నావళి.

**విధానము:** మన ప్రాథమిక అవసరాలలో ఒకటైన నీరు నిత్యజీవితంలో ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో నీటి ఎద్దడి ఒక ప్రధాన సమస్యగా పరిణమిస్తోంది. ఈ సందర్భంగా మా గ్రూపు సభ్యులు వర్షపునీటి సంరక్షణ అనే అంశాన్ని ప్రాజెక్టు గా ఎంచుకోనడం జరిగినది. మొదటగా నిత్య జీవితంలో నీటి అవసరాలను గుర్తించితిమి. నిత్య జీవితంలో నీటిని తాగడానికి, మొక్కలకు, బట్టలు ఉతకడానికి, స్నానానికి, పాత్రలు శుభ్రం చేయడానికి, మొదలైన పనులకు ఉపయోగిస్తారు.



ఇంతటి ప్రాధాన్యత వున్న నీటి గురించిన సమాచారాన్ని ఒక గృహిణి నుండి సేకరించితిమి.

**ప్రశ్నావళి**

1. మీ యొక్క నీటి వనరులు ఏవి?
- మునిసిపల్ నీటి సరఫరా.
2. నీరు సమృద్ధిగా లభిస్తోందా?
- లేదు. చాలా రోజుల గ్యాప్ తరువాత నీటిని వదులుతారు. నీటి ఎద్దడి చాలా వుంది.
3. మీరు వర్షపు నీటిని సేకరిస్తున్నారా?
- లేదు. దాని పట్ల అవగాహన లేదు.

పై సర్వే ద్వారా చాలా మందిలో నీటి సంరక్షణ పట్ల, వర్షపు నీటి సేకరణ పట్ల అవగాహన లేదు. ఈ సందర్భంలో మా ఉపాధ్యాయురాలిని అడిగి మరింత సమాచారాన్ని సేకరించితిమి.

**ప్రశ్నావళి**

1. నీటి సంరక్షణ ఆవశ్యకత ఏమిటి?
- ప్రాథమిక అవసరమైన నీటి ఎద్దడి చాలా వుంది. కనుక అందుబాటులో వున్న ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాలి.
2. వివిధ నీటి సంరక్షణ విధానాలేవి?
- వర్షపు నీటిని సేకరించడం, ఇంకుడుగుంతలు తవ్వడం, చెక్ డాం లు నిర్మించడం, నదుల అనుసంధానం, మొదలనవి.
3. ఇంటి అవసరాలకు వర్షపు నీటిని సేకరించడానికి ఎటువంటి ప్రణాళిక వేసుకోవాలి?
- ఇంటి మెడ మీద నుండి వర్షపు నీటిని సేకరించి, సుద్ధి చేసి, టాంకులలో నిల్వ వుంచుకొని వాడుకొనవచ్చు.

చక్కటి సలహాలిచ్చిన మా టీచర్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఇంటర్నెట్ నుండి మరిఉంత సమాచారాన్ని సేకరించి, అన్నింటినీ క్రోడీకరించడమైనది.

- పూరి గుడిసైన కట్టుకో ప్రతి నీటి బొట్టునూ సంరక్షించుకో
- ప్రతి మనిషి నీటి పొదుపు సమాజానికే వెలుగు
- నీటి పొదుపుపై నిర్లక్ష్యం, మనిషి మనుగడకు మరణ శాసనం

**ఉపోద్ఘాతం:** ఈ భూమ్మీద ప్రధాన నీటి వనరు వర్షం. నదులు, సముద్రాలు, సరస్సులలోని నీరు మేఘాలుగా మారి తిరిగి వర్షం రూపంలో ఈ భూమ్మీదకు చేరుతుంది. ఇలా వివిధ నీటి నిర్మానాలలోనికి చేరిన నీటిని మంచినీటి సరఫరా కేంద్రం వారు సేకరించి, శుద్ధి చేసి కొలాయిల ద్వారా సరఫరా చేస్తారు. కాని నేటి పరిస్థితులలో చెట్ల నిర్మూలన, కాలుష్యం వంటి కారణాల వల్ల వర్షపాతం తగ్గిపోతోంది. నీటి ఎద్దడి నెలకొని కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటువంటి సందర్భంలో అందుబాటులో వున్న నీటిని సంరక్షించుకోగలిగితేనే నీటి ఎద్దడిని ఎదుర్కోనగలుగుతాము.

**వర్షపు నీటిని సేకరించే విధానం:** వర్షపు నీటిని సేకరించి, శుద్ధి చేసి, ఇంటి అవసరాలకు ఉపపయోగించుకోవడాన్నే వర్షపు నీటి సంరక్షణ అంటారు. ఇందులో ముఖ్యంగా ఇంటి మేడ మీద పడే నీటిని సేకరించాలి. ఇంటి మేడపై పడిన వర్షపు నీటిని పైపుల ద్వారా సేకరించి ఒక తొట్టిలోనికి వదలాలి. ఈ తొట్టిలో బొగ్గు, ఇసుక, కంకర రాళ్ళను వేసి ఒక ఫిల్టర్ టాంకు లాగా తయారు చేయాలి. మేడ పై నుండి ఈ తొట్టి లోనికి చేరిన నీరు శుద్ధి చేయబడుతుంది. ఇలా శుద్ధి చేయబడిన నీటిని పెద్ద పెద్ద టాంకులలో నిల్వ వుంచి ఇంటి అవసరాలకు ఉపయోగించవచ్చు. ఈ తానూ కూడా నిండి నీరు వృధాగా పోయేటట్లయితే దానికి అనుబంధంగా ఒక ఇంకుడుగుంతను నిర్మించుకుంటే భూగర్భజలాలు కూడా వృద్ధి చేసుకోవచ్చు.












**విశ్లేషణ:** అందుబాటులో వున్న నీరు చాలా తక్కువ వున్న ఇలాంటి పరిస్థితులలో నీటిని పొదుపు చేసే ప్రతి పనీ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. నీటి ఎద్దడితో భూగర్భ జలాలు కుడా అడుగంటుతున్న ఇలాంటి సందర్భంలో నీటి సంరక్షణ మరియు భూగర్భజలాల వృద్ధి అనే అంశం చర్చనీయమైనది. మేడపై పడిన వర్షపు నీటిని సేకరించే ఈ పద్ధతి తక్కువ ఖర్చుతో కూడుకున్నదే. ఇలా అందుబాటులో వున్న ప్రతి నీటి బొట్టును సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు నీటి నిల్వలను అందించాగలుగుతాము.

**నిర్ధారణ:** ఈ సందర్భంగా వర్షపునీటి సంరక్షణ అనే అంశం పట్ల అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టడం జరిగింది. మా గ్రూపు సభ్యులు, మా స్నేహితులతో, మా ఉపాధ్యాయుల సహకారంతో మా గ్రామంలో ర్యాలీ నిర్వహించాము. మా పరిసరాలలోని ఇళ్ళకు వెళ్లి ఈ అంశం పై వివరించాము. ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్యమైనదని, దానిని సంరక్షించి తరువాతి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి పై వుందని అవగాహన కల్పించాము.

**సృజనాత్మక ప్రతిస్పందన:**

- నదుల నుండి వృధాగా సముద్రంలోనికి చేరే నీటిని సాగు మరియు తాగునీటి అవసరాలకు ఎలా సంరక్షించుకోవాలి?
- నీటి సంరక్షణ చర్యలపై ప్రభుత్వాలు ఎటువంటి ప్రణాళికలు వేస్తున్నాయి?

**మా అనుభవాలు:** ఈ ప్రాజెక్టు నిర్వహించడం ద్వారా నీటి ఆవశ్యకతను అవగాహన చేసున్నాము. ఎంతో బాధ్యతతో కూడిన ఈ ప్రాజెక్టును నిర్వహించడం అమూల్యమైన అవకాశంగా భావించాము.

**ధన్యవాదములు:** ఈ ప్రాజెక్టు నిర్వహణలో సహకరించిన మా టీచర్ మంజుల మేడం గారికి మా ధన్యవాదములు. ఇందుకు సహకరించిన మా ప్రధానోపాధ్యాయులకు, ప్రజలకు మా ధన్యవాదములు.

**వనరులు:** టీచర్ మరియు ఇంటర్నెట్.

